# EARTH DAY

## 22 APRIL 2019



# PROTECT OUR SPECIES

### About Earth Day

April 22 each year marks the anniversary of the birth of the modern environmental movement. It is the largest civic event in the world, celebrated simultaneously around the globe by people of all backgrounds, faiths and nationalities. Observance of the Day broadens the base of support for environmental programs, rekindles public commitment and builds community activism around the world through a broad range of events and activities. More than billion people participate in campaigns every year through over 22,000 organizations in 193 countries. First earth day achieved a rare political alignment, enlisting support from Republicans and Democrats, rich and poor, city slickers and farmers, tycoons and labor leaders. The first Earth Day led to the creation of the United States Environmental Protection Agency and the passage of the Clean Air, Clean Water, and Endangered Species

### The spetre of extinction

The year's theme proclaims to protect our species. Nature's gift to our planet is the millions of species that we know and love, and many more that we have still to discover. Unfortunately, human beings have irrevocably altered the balance of nature and the world is facing a mass extinction of species at the greatest rate of extinction since we lost the dinosaurs more than 60 million years ago. Habitat destruction, exploitation, and climate change are driving the loss of half of the world's wild animal population.

It is estimated that humans have modified more than 50% of Earth's land surface, which has affected many ecosystems as well as the range in which specific species of wildlife used to exist. We are now losing species at 1,000 to 10,000 times the normal rate, with literally dozens of species going extinct every day. The normal rate of species extinction is one to five species each year.

- The number of animals living on the land has fallen by 40% since 1970.
- Marine animal populations have also fallen by 40% and freshwater animal have plummeted by 75% since 1970.
- Overall, 40 % of the world's 11,000 bird species are in decline. 1 in 8 is threatened with global extinction.
- Insect populations have decreased by more than 75% worldwide over the last 28 years.
- 60% of the world's 504 primate species are threatened with extinction, and 75% of our primate species are in severe decline.
- About $1/4^{th}$ of the world's coral reefs have already been damaged beyond repair, and 75 % are at risk from local and global stresses.
- 40% of all lizard species are threatened to be extinct by 2080.

### Let us act

If we take action, we can stop extinction

- Know about species in your area.
- Save Biodicersity in your area.
- Plant & protect trees.
- Form biodiversity committees.
- Observe the day & inspire the society through rallies, debates, writings, education etc.

### Council for Green Revolution

Council for Green Revolution (CGR), environmental organization facilitated planting 3.2 million saplings, involving 10, 21,669 school children from 3,538 schools in Telangana and AP. Organized 3 regional and 2 national conferences and bringing forth an environmental outlook on these hills. CGR facilitated sustainable development of Silarpalli. CGR is in developing Earth Centre, a world class environmental and research institution. Recieved Harithamitra Award for 2016 & 17 and Justice Kuldeep Singh National Award.

*"Without the biosphere that made us what we are, in which we evolved we are not fully human"*
- E.O. Wilson.



**Council for Green Revolution:**
1448, Street No.17,
Banjara Green Colony,
Road No.12, Banjara Hills,
Hyderabad – 500034.
contact@cgrindia.org,
greenrevolutionap@gmail.com,
+91 9676957000, +91 9676957666
www.cgrindia.org

Get In Touch with us

## SAVE NATURE - SAVE FUTURE

# ధరిత్రీ దినోత్సవం

## 22 ఏప్రిల్ 2019



# జీవజాతులను కాపాడుదాం

### ధరిత్రీ దినోత్సవం

మనకు అనేక పండుగలున్నాయి. పుట్టిన రోజు వంటి వాటిని ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటాం. సకల చరాచర జీవరాశికి ఆధారభూతమైన అవని తల్లిని గౌరవిస్తూ ధరిత్రీ దినోత్సవం జరుపుకోవాలని, అనేక పర్యావరణ సమస్యలు తలెత్తుతున్న తరుణంలో భూమాత పరిరక్షణ ఒక ఉద్యమంలా సాగాలని నడుం బిగించిన గెలార్డ్ నెల్సన్ అమెరికన్ (విస్కాన్సిన్) పార్లమెంట్ సభ్యుడు 22 ఏప్రిల్ 1970లో ఈ కార్యక్రమాన్ని ఆరంభించాడు. గత 45 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం ఒక కొత్త అంశంపై ప్రజలను చైతన్య పరుస్తూ ఈ కార్యక్రమం నిరంతరాయంగా సాగుతున్నది. ఆధునిక పర్యావరణ ఉద్యమానికి ఈ కార్యక్రమం ఊతమిచ్చిందని చెప్పవచ్చు.

మొదటి ధరిత్రీ దినోత్సవానికి అన్యూహ్య స్పందన వచ్చింది. దాదాపు 2 కోట్ల మంది అమెరికన్లు పార్కులు, వీధులు, కళాశాలలకు చేరి ఆరోగ్యకరమైన మరియు సుస్థిరమైన పర్యావరణం కోసం నినదించారు. దేశ విధానకర్తల్ని నాయకత్వాన్ని కదిలించేలా మొదటి ధరిత్రీ దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి వచ్చిన అనూహ్య స్పందనతో ప్రతి సంవత్సరం ఏప్రిల్ 22న ధరిత్రీ దినోత్సవం విభిన్న అంశాలపై దృష్టి పెడుతూ జరుకోబడుతుంది. మొదటి ధరిత్రీ దినోత్సవం రిపబ్లికన్లు, డెమోక్రాట్లనందరనీ రాజకీయాలకతీతంగా ఏకతాటిపైకి తీసుకువచ్చింది. అలాగే పేద, ధనిక; పట్టణ, గ్రామ; రైతులు, వ్యాపారులు: కార్మికులు, పారిశ్రామికవేత్తలందరినీ ఏకోన్ముఖం చేసింది. మొదటి ధరిత్రీ దినోత్సవం అమెరికా పర్యావరణ పరిరక్షణ విభాగం (EPA) ఏర్పాటుకు దారితీసింది. అలాగే శుద్ధమైన నీరు, గాలి, అంతరిస్తున్న జీవజాతుల చట్టాలను ఏర్పరచటం జరిగింది.

**2019 ధరిత్రీదినోత్సవం "జీవజాతులను కాపాడుకుందాం"** అనే అంశంపై జరుపుకోబడుతున్నది. మనకు తెలిసిన ఇంకా తెలియాల్సిన కోట్లాది సహచర జీవరాశులకు ప్రకృతి ఆవాసంగా ఉన్నది. అయితే సకల సృష్టిలో అత్యంత తెలివైన జాతిగా ఆవిర్భవించిన మానవుడు తన చుట్టూ అనేకానేక జీవజాతులను నశింపజేస్తున్నాడు, తిరిగి కోలుకోలేనంతగా సృష్టి చక్రాన్ని దెబ్బతీసి వేలాది, లక్షలాది జీవజాతులు అంతరించి పోవడానికి కారకుడవుతున్నాడు. ప్రకృతి విపత్తుతో డైనోసార్లు అంతరించిన 60 మిలియన్ సంవత్సరాల తర్వాత, ప్రస్తుత కాలంలో జరుగుతున్న జీవజాతుల హననం ఎప్పుడూ జరగలేదు. ప్రపంచవ్యాప్తంగా సహజ ఆవాసాలు కోల్పోయి, జీవావరణ వ్యవస్థలు దెబ్బతిని, వాతావరణ మార్పుల కారణంగా మరియు అనేక ఇతర మానవ కార్యకలాపాల వల్ల భూమిపై సగానికి పైగా వన్యమృగాలు నశించిపోతున్నాయి.

శాస్త్రవేత్తల అంచనా ప్రకారం 50% ప్రపంచ భూభాగం గత 300 సంవత్సరాలలో మార్పుకు గురి అయింది, వినియోగంలోకి వచ్చింది. అనేక గొప్ప పర్యావరణ వ్యవస్థలు ఈ క్రమంలో క్షీణించాయి. అనేక విశిష్ట జీవజాతులు కనుమరుగయ్యాయి. ప్రతిరోజూ డజన్ల కొద్దీ జీవజాతులు నశించిపోతున్నాయి.

### అంతరిస్తున్న జీవరాశులు - కొన్ని వివరాలు

1. 1970 నుండి భూమిపై నివసించే జంతుజాలం సంఖ్య 40% తగ్గిపోయింది.
2. ఇదే సమయంలో సముద్రాలలో 40% మంచినీటిలో 75% జీవజాతులు తరిగిపోయాయి.
3. మొత్తంగా చూస్తే ప్రపంచంలోని 11,000 పక్షిజాతులలో 40% క్షీణించిపోతున్నాయి. ప్రతి 8 పక్షిజాతులలో 1 అంతరించి పోయే ప్రమాదంలో పడింది.
4. గత 28 సంవత్సరాలలో ప్రపంచ వ్యాప్తంగా 75% కీటకరాశి తగ్గిపోయింది.
5. ప్రపంచంలోని 504 వానర జాతులు 60% అంతరించే ప్రమాదంలో పడ్డాయి. 75% వానర జాతుల సంఖ్య అత్యంత వేగంగా తరిగిపోతున్నాయి.
6. ప్రపంచంలోని పగడపు దీవులలో నాల్గవ వంతు, తిరిగి కోలుకోలేనంతగా దెబ్బతిన్నాయి మరియు 75% పగడపు దీవులు స్థానిక, ప్రపంచ పర్యావరణ ప్రభావాలకు గురిఅవుతున్నాయి.
7. పరిస్థితులు ఇలాగే కొనసాగితే 2080 నాటికి ప్రపంచవ్యాప్తంగా 40% బల్లి జాతులు అంతరించిపోయే ప్రమాదం ఉన్నది.

### ఇలా జరుపుకుందాం

* మన మన ప్రాంతాలలో జీవజాతుల గురించి తెలుసుకుందాం. అనుబంధాన్ని పెంచుకుందాం.
* జీవజాతులను పరిరక్షించుకుందాం. జీవావాసాలను రక్షిద్దాం.
* ధరిత్రీ నాయకత్వాన్ని వహిద్దాం.
* ర్యాలీలు, సభలు, చర్చలు, వ్యాసరచన పోటీలు, కళా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిద్దాం.
* జీవ వైవిధ్య, పర్యావరణ పరిరక్షణకు సంఘాలను ఏర్పరుచుకుందాం.

### కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్

**(సి.జి.ఆర్)** సంస్థ గత 9 సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణకు, సుస్థిరాభివృద్ధి కొరకు కృషి చేస్తున్నది. సి.జి.ఆర్ నేటి వరకు 32,90,512 మొక్కలను 10,21,663 మంది పాఠశాల విద్యార్థుల భాగస్వామ్యంతో తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో నాటించడం జరిగింది. తూర్పుకనుమల పరిరక్షణ కోసం 3 ప్రాంతీయ, 2 జాతీయ సదస్సులను నిర్వహించి ఒక సమగ్ర నివేదికను రూపొందించింది. సిలార్‌పల్లి అనే గ్రామాన్ని సుస్థిర హరిత గ్రామంగా తీర్చిదిద్దుతున్నది. హైదరాబాద్‌కు చేరువలో అంతర్జాతీయ స్థాయి పర్యావరణ శిక్షణ, పరిశోధన సంస్థను నెలకొల్పుతున్నది. తెలంగాణ ప్రభుత్వంచే 2016 మరియు 2017 సం.లలో హరిత మిత్ర పురస్కారాన్ని అందుకున్నది. 2016సం.లో క్యాపిటల్ ఫౌండేషన్ ఢిల్లీ వారిచే జస్టిస్. కుల్‌దీప్ సింగ్ జాతీయ పురస్కారాన్ని అందుకున్నది.




**Council for Green Revolution:**
1448, Street No.17,
Banjara Green Colony,
Road No.12, Banjara Hills,
Hyderabad - 500034.
contact@cgrindia.org,
greenrevolutionap@gmail.com,
+91 9676957000, +91 9676957666
www.cgrindia.org

Get In Touch with us


**జీవకోటి లేనిదే మానవకోటి మనుగడ లేదు.- జీవజాతులను కాపాడుకుందాం. మానవత్వాన్ని నిలుపుకుందాం**